V. పదజాల వినియోగం:

1. కింద గీత గీసిన పదాలకు సమానమయిన అర్థాలతో ఉన్న పదాలను పాఠం ఆధారంగా రాయండి.

అ. కృష్ణకుచేలుర చెలిమి గొప్పది. స్నేహం

ఆ. తామరలు కొలనులో పూస్తాయి. మడుగు

ఇ. ఎలుక కన్నంలో నివసిస్తుంది. కలుగు

ఈ. మహావిష్ణువు ఎత్తిన అవతారాలలో కూర్మ అవతారం ఒకటి. తాబేలు

ఉ. నిప్పుతో చెలగాటం అపాయకరం. ప్రమాదం

Brainbox learn easy

2. కింది పట్టికలోని ప్రకృతి - వికృతి పదాలను జతపరుచండి. అలా జతపరిచిన ప్రకృతి, వికృతులను పట్టికరూపంలో రాయండి.

| | | | |
|---|---|---|---|
| అ. | అటవి | (5) | 1. ఆకాశం |
| ఆ. | స్నేహం | (4) | 2. సాయం |
| ఇ. | సహాయం | (2) | 3. రాత్రి |
| ఈ. | రాతిరి | (3) | 4. నెయ్యం |
| ఉ. | ఆకసం | (1) | 5. అడవి |

3. కింది వాక్యాలను చదువండి. ప్రతి వాక్యంలోను ఒక పదానికి అదే అర్థం వచ్చే మరొక పదం ఉన్నది. ఆ పదాలకింద గీత గీయండి.

అ. ఎలుక కన్నంనుంచి బయటకు వచ్చి, రంధ్రం. వైపు తొంగిచూసి, బిలంలో దూరింది.

ఆ. కొలనులో కమలం వికసించింది. తాబేలు సరస్సునుంచి పైకి వచ్చింది

ఇ. కాకి. చెట్టుపై నుంచి చుట్టూ చూసింది. భయమేమీ లేదని ఆ వాయసం. తన మిత్రులకు చెప్పింది

ఈ. కాకి, తాబేలు, ఎలుకల సఖ్యం గొప్పది. ఇప్పుడు వాటికి జింకతో నెయ్యం కుదిరింది

Brainbox learn easy

4. కింది పదాలు చదువండి. వీటిని ఉపయోగించి సొంతవాక్యాలు రాయండి.

అ. గబుక్కున : పులిని చూసి నేను గబుక్కున పారిపోయాను..

ఆ. తళుక్కున : వజ్రం తళుక్కున మెరుస్తుంది.

ఇ. చటుక్కున : పిల్లిని చూసి ఎలుక చటుక్కున పారిపోయింది.

ఈ. మిరుమిట్లు గొలిపే :మిరుమిట్లు గొలిపే మెరుపులతో పెద్ద గాలి వాన వస్తుంది.

ఉ. మురిసిపోవడం : మా నాన్న ఇచ్చిన బహుమతి చూసి నేను మురిసిపోయాను.

ఊ. వడివడిగా : కొందరు వడివడిగా నడుస్తారు.

ఋ. నివ్వెరపోయి :నా మిత్రుడు పరీక్షలో తప్పినందుకు నివ్వెరపోయాడు.